
సాక్షి
మంచిర్యాల
ఆదివారం । 26 । ఫిబ్రవరి । 2023



గోండుపాలనలో ఇనుపధాతువు

ఉమ్మడి జిల్లాను సిర్పూర్ కేంద్రంగా నాడు గోండురాజులు సుమారు 881 ఏళ్లపాటు పాలించారు. వీరి హయాంలోనే ఇనుపధాతువును గుర్తించినట్లు చరిత్ర చెబుతోంది. 8లో ▸

మున్సిపల్ కమిషనర్లతో 'సాక్షి' ఫోన్ ఇన్

రామకృష్ణాపూర్/బెల్లంపల్లి: జిల్లాలోని పట్టణాల్లో ప్రజలు మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడేందుకు 'సాక్షి' ఫోన్ ఇన్ నిర్వహిస్తోంది. పట్టణాల్లో నెలకొన్న సమస్యలు, వీధి కుక్కలు, కోతుల బెడద, వీధి దీపాలు పని చేయకపోవడం, పారిశుధ్యం, తాగునీటి సరఫరాలో అంతరాయం తదితర సమస్యలపై ఆయా మున్సిపాల్టీల కమిషనర్ల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం కోరవచ్చు.

రేపు..
క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్:
జి.వెంకటనారాయణ



సంప్రదించాల్సిన నంబరు:
91212 83460
సమయం : సోమవారం ఉదయం
9 గంటల నుంచి 10 గంటల వరకు

రేపు..
బెల్లంపల్లి మున్సిపాల్టీ ఇంచార్జి కమిషనర్
ఆకుల వెంకటేష్



సంప్రదించాల్సిన నంబరు :
97019 09596
సమయం సోమవారం మధ్యాహ్నం
2.30 గంటల నుంచి 3.30 గంటల వరకు

కలెక్టరేట్ భవన నిర్మాణం పూర్తి చేయాలి



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

నస్పూర్: నస్పూర్‌లో సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం త్వరగతిన పూర్తి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. శనివారం ఆయన అదనపు కలెక్టర్ రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డితో కలిసి కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలన్నీ ఒకేచోట ప్రజలకు అందేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమీకృత భవనాల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. భవనం ప్రాంగణంలో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం ఇందారం క్రాస్‌రోడ్ జాతీయ రహదారి పక్కన నాటిన మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ రాము, అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎంల భద్రత కట్టుదిట్టం

నస్పూర్: జిల్లాలోని ఈవీఎం గోదాముల్లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్ల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శనివారం ఆయన నస్పూర్‌లోని ఈవీఎం గోదాములను అదనపు కలెక్టర్ బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ గౌతమి, ఆర్డీఓ వేణుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాకు మంజూరైన 1,108 ఓటరు వెరిఫైడ్ వీవీ ప్యాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి గోదాముల్లో భద్రపరిచినట్లు తెలిపారు.

సీజ్.. పరేషాన్..!

- ఆర్టీఏ తనిఖీల్లో వాహనాలు పట్టివేత
- ఆర్టీసీ డిపోలో పార్కింగ్
- స్థలం లేక ఇబ్బందులు



ఆర్టీఏ తనిఖీల్లో పట్టుబడిన పలు రకాల వాహనాలు

మంచిర్యాలఅర్బన్: ఆర్టీఏ తనిఖీల్లో పట్టుబడిన వాహనాలతో ఆర్టీసీ యాజమాన్యం పరేషాన్ అవుతోంది. రవాణా శాఖ ఆధ్వర్యంలో పట్టుబడిన వాహనాన్ని సీజ్ చేసి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోకు తరలించడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అసలే ఇరుకుగా ఉన్న డిపోలో ఏళ్ల తరబడి వాహనాలు నిలిపి ఉంచడం కష్టతరంగా మారుతోంది. బస్సులు రోడ్డెక్కేముందు డిపోలో ట్రయల్ వేయడం తప్పనిసరి. ఆర్టీసీ డిపోలో తక్కు కింద ఉన్న బస్సులతోపాటు పట్టుబడిన వాహనాల వల్ల ట్రయల్ వేయాలంటే డ్రైవర్లు ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. డిపోను తరలించి బస్టాండ్ విస్తరణకు స్థల సేకరణ అటకెక్కగా.. తనిఖీల్లో పట్టుబడిన వాహనాలతో కొత్త సమస్య వచ్చి పడింది.

ఇరుకుగా ఉన్నా ఇక్కడికే..

నిత్యం రహదారిపై ప్రయాణించే వాహనాల సామర్థ్యం, నడిపిస్తున్న డ్రైవర్ అర్హత తదితర వాహన ధ్రువీకరణ పత్రాలు లేకుంటే అధికారులు తనిఖీల్లో వాహనాలు స్వాధీం చేసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించాలి. కానీ తనిఖీలు నిర్వహించిన పట్టుబడిన వాహనాలన్నీ ఆర్టీసీ డిపోకు తరలిస్తున్నారు. సీజ్ చేసిన వాహనానికి రోజుకు ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు రూ.15, లైట్‌మోటార్ వెహికిల్, లైట్‌గూడ్స్ వెహికిల్ రూ.25, హెవీ వెహికిల్ రూ.40 వాహనదారుడు చెల్లించాల్సి ఉంటుంది. డబ్బులు చెల్లిస్తేనే డిపో నుంచి వాహనాలు తీసుకెళ్లేందుకు అనుమతి ఇస్తారు. వాహనాల యజమానులు ఆర్థిక సమస్యలో, వాహనాల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడమో తదితర కారణాలతో తీసుకెళ్లకపోవడంతో ఏళ్ల తరబడి డిపోకే పరిమితం అవుతున్నాయి.

ఫిబ్రవరిలో 50 వాహనాలు..

ఫిబ్రవరి 9 నుంచి 24 వరకు పట్టుబడిన వాహనాలు 50కు పైగా ఉన్నాయి. ప్రైవేట్ బస్సుల నుంచి మొదలుకుని ఆటోలు, ద్విచక్రి వాహనాలు ఎన్నో ఉన్నాయి. ఇందులో కొంతమంది తీసుకెళ్తుండగా మరికొందరు వాహనాలు అమ్మితే వచ్చే డబ్బుల కంటే జరిమానాలు అధికంగా ఉండడంతో పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. ఇంకొందరు రోజుల తరబడి ఇక్కడే ఉంచుతున్నారు. పట్టుబడిన వాహనాలు తీసుకెళ్లాలంటే జరిమానాలు చెల్లించడం ఒక ఎత్తయితే.. పార్కింగ్ చార్జీలు చెల్లించి రసీదు తీసుకోవడం గగనంగా మారుతోంది. ఉదయం 11గంటలు దాటంది అక్కడ తీసుకోరు.. సాయంత్రం 5గంటల దాటిన తర్వాత వాహనాన్ని రిలీజ్ చేయరు. డిపోకు వచ్చిన వాహనాలు బయటకు రావాలంటే కనీసం మూడు రోజులైనా పడుతుందని తెలుస్తోంది. పట్టుబడిన వాహనాలు డిపోకు చేరాయంటే చాలు.. అందులో ఏ వస్తువు ఉన్నా తీసుకుపోవాలంటే చుక్కలు కనిపిస్తాయి. అత్యవసర వస్తువు ఏదైనా కూడా వాహనం లోపలికి రాకముందే తీసుకోవాలన్న మాట.

ముందస్తు చర్యలు తీసుకోకుంటే...

వేసవిలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. డిపో చుట్టూ చెట్లు ఉన్నాయి. చెట్ల కిందనే వాహనాలు ఉండడం వల్ల ఆకులు రాలి వాటిపై పడుతున్నాయి. కార్మికులు బీడి, సిగరేట్ తాగి అటుగా పడేసినా ప్రమాదం పొంచి ఉంది. మంటలు త్వరగా వ్యాపించే అవకాశాలు లేకపోలేదు. వాహనాలకు నీడ లేకపోవడంతో వేలాది రంగు వెలిసిపోవడం.. పెట్రోలు ఆవిరి కావడం.. మరమ్మతులకు వచ్చే అవకాశం ఉంది. ఇదివరకు డిపోలో మంటలు వ్యాపించిన సందర్భాలున్నాయి. అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పట్టుబడిన వాహనాలు సమీప పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తే కొంత మేర సమస్య పరిష్కారం కానుంది.

సమస్య ఉంది వాస్తవమే..

ఆర్టీసీ డిపోలో బస్సులకు సరిపడా స్థలం లేదు. బస్సులు తిప్పాలంటే ఇరకుగా ఉండడం వల్ల సమస్యగా మారుతుంది. పట్టుబడిన వాహనాలకు వేసవిలో పొంచి ఉన్న ప్రమాదంపై రవాణాశాఖ అధికారులకు తెలియజేస్తాం.

– రవీంద్రనాథ్, మంచిర్యాల ఆర్టీసీ డీఎం

టోల్ వసూలుపై విచారణ

- జిల్లా న్యాయసేవాధికారిక సంస్థ ముందు వాదనలు
- కౌంటర్ దాఖలు చేయాలని ఎన్‌హెచ్ అధికారులకు ఆదేశం



విచారణకు హాజరైన మేనేజర్, న్యాయవాది

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల: మందమర్రి టోల్ ప్లాజాలో వాహనదారుల నుంచి రుసుం వసూలుపై శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ విచారణ చేపట్టింది. జాతీయ రహదారి నిర్మాణం పూర్తి కాకుండానే డబ్బుల వసూలు, అంబులెన్సులకు మినహాయింపులు తదితర వాటిపై బెల్లంపల్లికి చెందిన న్యాయవాది చేను రవికుమార్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంస్థ కార్యదర్శి, జడ్జి అర్పిత ముందు ఎన్‌హెచ్‌ఏఐ పీడీ తరఫున మేనేజర్, ఇతర అధికారులు హాజరుకాగా, టోల్ ప్లాజా మేనేజర్ గైర్హాజరయ్యారు. విచారణ సందర్భంగా న్యాయవాది రవికుమార్ వాదనలు వినిపిస్తూ టోల్ ప్లాజా రుసుంతో ఆర్టీసీ ప్రయాణికులు అదనంగా రూ.10 చెల్లించడం, అంబులెన్సులకు ప్రత్యేక దారి ఇవ్వకపోవడం, 20కి.మీ. పరిధిలోని వాహనాలకు మినహాయింపులు, ఫీజు వసూళ్లతో ప్రజలపై పడుతున్న భారం తదితర వివరాలు జడ్జి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎన్‌హెచ్ అధికారులను టోల్ వసూళ్ల చట్ట ప్రకారమే నడుచుకుంటున్నారా? ఎలాంటి మినహాయింపులు ఇస్తున్నారో ఆరా తీశారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. తదుపరి విచారణ వచ్చే నెల 4కు వాయిదా వేశారు.

గుడిపేటలో పనుల పర్యవేక్షణ



సమీక్ష నిర్వహిస్తున్న పి.రామారావు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం గుడిపేట గ్రామ పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులను పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ డెప్యూటీ కమిషనర్ పి.రామారావు శనివారం పర్యవేక్షించారు. ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుకు ఎంపిక ప్రక్రియలో భాగంగా ఆయన ఆకస్మికంగా పర్యటించారు. పంచాయతీ రికార్డులు పరిశీలించి సూచనలు చేశారు. అవార్డు ఎంపికలో భాగంగా పూర్తి చేయాల్సిన అంశాలపై సమీక్షించారు. క్రీడా ప్రాంగణం, నర్సరీ, ప్రకృతివనం, ఇంకుడుగుంతలు సందర్శించి వాటి నిర్వహణపై అభినందించారు. గ్రామ సర్పంచ్ లగిశెట్టి లక్ష్మి, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్, ఎంపీటీసీ ఒడ్డె బాలరాజ్, జిల్లా పంచాయతీ అధికారి ఫణీందర్‌రావు, డీఎల్‌పీఓ ప్రభాకర్‌రావు, ఎంపీడీఓ అబ్దుల్‌హై, ఎంపీఓ శ్రీనివాసరెడ్డి, ఈజీఎస్ ఏపీఓ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి సారూ..!

- 'సాక్షి' ఫోన్ ఇన్‌లో పట్టణ ప్రజలు
- పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ హామీ



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల మున్సిపాల్టీలో వీధి కుక్కలు, పందుల బెడద నుంచి కాపాడాలని, తా గునీటి సమస్య పరిష్కరించాలని, రోడ్లు, డ్రెయినేజీ లు వేయాలని పట్టణ ప్రజలు కమిషనర్ గద్దె రాజు ను కోరారు. శనివారం 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి ప్రజల నుంచి వి శేష స్పందన రాగా.. కుక్కలు, తాగునీటి సమస్యపై కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. కమిషనర్ రాజు స్పందిస్తూ పలు సమస్యలను వెంటనే పరిష్కరించడంతోపాటు దీర్ఘకాలంగా ఉన్నవాటిని నిధుల విడుదల ఆధారంగా పనులు చేపడుతామని హామీనిచ్చారు. సంబంధిత శాఖల అధికారులకు ఆయా సమస్యలను తెలిపి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రశ్న: ఎన్టీఆర్ నగర్ కాలనీలో రోడ్లపై భారీ వాహనాలు నిలుపుతున్నారు. రోడ్లపైనే గేదెలను కట్టేయడం వల్ల అత్యవసరంగా బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంది. కుక్కల బెడదపై చర్యలు తీసుకోండి. – **చింతకింది పద్మావతి, ఎన్టీఆర్‌నగర్**

కమిషనర్: రోడ్లపై వాహనాలు నిలుపకుండా, గేదెలను కట్టేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రజ లకు అవగాహన కల్పించడంతోపాటు ఇతర వాహనదారులకు కలిగే ఇబ్బందులను వివరిస్తాం. కుక్క ల బెడద నివారణకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: వీధి కుక్కలు, పందుల బెడద ఎక్కువగా ఉంది. రోడ్లపై కుక్కలు గుంపులుగా తిరుగుతూ కాలనీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.
– **సాయికృష్ణ, 5వ వార్డు, శ్రీధర్, ఎన్టీఆర్‌నగర్ కాలనీ**

కమిషనర్: కుక్కల బెడద లేకుండా చేసేందుకు మున్సిపల్ నిధులతో ఆండాళమ్మ కాలనీలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను రూ.35 లక్షలతో నిర్మిస్తున్నాం. మరో నెల రోజుల్లో అందుబాటులోకి వస్తుంది. పశు వైద్యాధికారి సమక్షంలో వీధి కుక్కలకు ట్యూబెక్టమీ, వ్యాసెక్టమీ చేసి వాటి సంతతి పెరగకుండా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: నెలలో పది రోజులు కూడా తాగునీరు రావడం లేదు. కానీ బిల్లు మాత్రం పూర్తిగా వసూలు చేస్తున్నారు. – **లింగమూర్తి, 4వ వార్డు, శ్రీశ్రీనగర్**

కమిషనర్: మిషన్ భగీరథ పైపులు తరచూ పగిలిపోయి తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో రోజు విడిచి రోజు నీటిని అందిస్తున్నాం. ముల్కల్ల వద్ద పంప్‌హౌజ్‌ను సిద్ధం చేస్తున్నాం. నెల రోజుల తర్వాత తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కరిస్తాం. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే తాగునీటి బిల్లు తగ్గించడం కుదరదు.

ప్రశ్న: ఒడ్డెరకాలనీ నంచి వికాస్‌నగర్‌కు వెళ్లే రోడ్లపైనే టెంటు వేయడం, ట్రాక్టర్, ఇతర వాహనాలు నిలపడం వల్ల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది.
– **భీమేశ్వర్‌రావు, వికాస్‌నగర్**

కమిషనర్: మున్సిపల్ మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు ఎంత ఉండాలో దాని ప్రకారంగా ఉండేలా చూస్తాం. రోడ్లపై ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా వేటిని ఉంచినా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: మా కాలనీకి సరైన రోడ్లు, డ్రెయినేజీ లేదు. ఆరు నెలల నుంచి చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. – **మహ్మద్ ఫయాజొద్దీన్, 30వ వార్డు**

కమిషనర్: అన్ని వార్డుల్లో నిధులను బట్టి డ్రెయినేజీ, రోడ్ల పనులు చేస్తున్నాం. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాగానే రోడ్లు, డ్రెయినేజీ పనులు పూర్తిచేస్తాం.

ప్రశ్న: మా కాలనీకి రోడ్డు వేయడం లేదు. డ్రెయినేజీ కోసం అడిగితే నిర్మించినా, రోడ్డు వేయక పోవడం వల్ల కాలనీలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.
– **శ్రీనివాస్, గణేష్‌నగర్, 22వ వార్డు**

కమిషనర్: పట్టణ ప్రగతి నుంచి నిధులు రాగానే రోడ్డు పనులకు మున్సిపల్ తీర్మానం చేసి చేపడతాం.

ప్రశ్న: సాయికుంట చెరువు శిఖం భూముల్లో రియల్ వ్యాపారులు కబ్జా చేసి, చదును చేస్తున్నారు. ఆ భూములను కాపాడాలి. – **చిప్పకుర్తి శ్రీనివాస్, 5వ వార్డు**

కమిషనర్: చెరువు, వాగుల భూముల వివరాలను ఇరిగేషన్ అధికారులు చూస్తారు. వారి దృష్టికి తీసుకెళ్లి, ఆయా భూముల హద్దులు ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా గుర్తించి అన్యాక్రాంతం కాకుండా చూస్తాం.

ప్రశ్న: వసంత టాకీస్ సమీపంలోని కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు.
– **ఉషా సంక్లా, 16వ వార్డు, శ్రీధర్, 28వ వార్డు**

కమిషనర్: వీధి దీపాలు వెలగని చోట వేరే వాటిని అమరుస్తున్నాం. మీ కాలనీలోనూ దీపాలను సరిచేయడంతోపాటు తాగునీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: తాగునీటి నల్లాలకు మోటార్లు బిగిస్తున్నారు. చివరికి ఉండే ఇళ్లకు తాగునీరు రావడం లేదు. డ్రెయినేజీలో నుంచి తీసిన చెత్తను రోడ్లపైనే రోజుల తరబడి వేసి ఉంచుతున్నారు.
– **ఆర్. వెంకటేశ్వర్లు, 26వ వార్డు**

కమిషనర్: తాగునీటి నల్లాలకు మోటార్లు బిగించకుండా చర్యలు తీసుకుంటాం. రోజు విడిచి రోజు తాగునీటిని ప్రస్తుతం ఇస్తున్నాం. మరో నెల రోజుల్లో ప్రజలందరికీ సరిపడా తాగునీటిని అందించేలా పనులు చేపడుతున్నాం. రోడ్లపై చెత్త ఎక్కువ రోజులు ఉంచకుండా చర్యలు తీసుకుంటాం.

పరిశుభ్రత అందరి బాధ్యత

- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్
- 'సాక్షి' ఫోన్ ఇన్‌కు విశేష స్పందన



ఫోన్‌లో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేష్

లక్సెట్టిపేట: లక్సెట్టిపేట మున్సిపాల్టీలో పరిశుభ్రత అనేది ప్రతీ ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన 'సాక్షి' ఫోన్ ఇన్‌లో ఆయన ప్రజల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను చెత్త వాహనాల్లోనే వేయాలని సూచించారు. అందరూ పరిశుభ్రత పాటిస్తే పట్టణం అద్దంలా మెరుస్తుందని తెలిపారు. పట్టణంలోని కుక్కలు, కోతులు, వీధి దీపాలు, డ్రెయినేజీ తదితర సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

ప్రశ్న: పట్టణంలో స్లాటర్ హౌస్ లేదు. వెటర్నరీ అధికారి స్టాపింగ్ లేకుండానే వ్యాధుల బారిన పడ్డ మేకలు, గొర్రెలు కోస్తున్నారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.
– **రెడ్డిమల్ల ప్రకాశం, వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు**

కమిషనర్: ప్రభుత్వ స్థలం అందుబాటులో లేక స్లాటర్‌హౌస్ నిర్మించలేదు. ఉన్నతాధికారులకు నివేదిక పంపించాను. 20 గుంటల స్థలం కోసం సర్వే చేస్తున్నాం.

ప్రశ్న: గాంధీనగర్‌లో డ్రెయినేజీ కూలిపోయి మురుగునీరు రోడ్డుపై పారుతోంది.
– **శ్రీధర్, గాంధీనగర్ కాలనీ**

కమిషనర్: నిధులు మంజూరు కాగానే డ్రెయినేజీ నిర్మాణం, మరమ్మతులు చేపడుతాం.

ప్రశ్న: గంపలపల్లి నుంచి కొత్తూరు గ్రామానికి బీటీ రోడ్డు వేయాలి. శ్మశాన వాటిక లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీధి దీపాలు వెలగడం లేదు.
– **గడికొప్పుల చంద్రమౌళి, గంపలపల్లి**

కమిషనర్: నిధుల కోసం నివేదిక పంపించాం. మంజూరు కాగానే పనులు చేపడుతాం. శ్మశానవాటిక కోసం ప్రభుత్వ స్థలం లేదు. స్థల సేకరణకు సర్వే చేస్తున్నాం. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి వీధి దీపాలు వెలిగేలా చూస్తాం.

ప్రశ్న: దోమలు విపరీతంగా ఉన్నాయి. ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయాలి. ఇందిరానగర్ ట్యాంకు వ ద్ద చెత్తను శుభ్రం చేయాలి. దుర్వాసన వస్తుంది.
– **నాగరాజు, గంపలపల్లి, 8వ వార్డు, హరీష్, చంద మనోహర్, గంపలపల్లి**

కమిషనర్: దోమల నివారణ కోసం ఫాగ్ మందును స్ప్రే చేస్తున్నాం. మిషన్ ఒక్కటే ఉండడంతో కొంచెం ఆలస్యం జరుగుతోంది. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. రెండో విడుత నిధులు మంజూరు కాగానే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తాం. చెత్త శుభ్రం చేయిస్తాం. ప్రజలు పర్యటించే ప్రాంతాల్లో చెత్త వేస్తే చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ప్రజలపై దాడులు చేస్తున్నాయి. చికెన్ సెంటర్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యర్థాలను పడేస్తున్నారు.
– **మహ్మద్ నబియొద్దీన్, 15వ వార్డు**

కమిషనర్: కుక్కలను చంపడాన్ని నిషేధించడంతో వాటి సంఖ్య పెరుగుతోంది. నివారణ కోసం మంచిర్యాలలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు. పూర్తి కాగానే వ్యాక్సిన్ అందించేలా చర్యలు తీసుకుంటాం. చికెన్ సెంటర్ల నిర్వాహకులు వ్యర్థాలను చెత్త బండిలోనే వేయాలి. లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: బస్టాండు సమీపంలో పండ్ల మార్కెట్ వద్ద దుర్వాసన వస్తోంది.
– **అజిమొద్దీన్, ఆర్టీసీ బస్టాండు**

కమిషనర్: పండ్ల మార్కెట్ వద్ద పండ్లు మగ్గపెడుతున్నారని తెలిసింది. కుళ్లిన పండ్లను అక్కడ పడేస్తే చర్యలు తీసుకుంటాం. వెంటనే శానిటేషన్ సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: డ్రైనేజీలు శుభ్రం చేసిన కుప్పలు తొలగించాలి. – **షఫీ, 15వ వార్డు**

కమిషనర్: అన్ని వార్డుల్లో డ్రైనేజీలు శుభ్రం చేయిస్తున్నాం. బురద కుప్పలు ఎండిన తర్వాత ట్రాక్టర్ ద్వారా తొలగిస్తాం.

ప్రశ్న: పట్టణంలో కోతుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రజలను కరుస్తున్నాయి. ఇళ్లలోకి దూరుతున్నాయి. చాలా ఇబ్బంది అవుతుంది.
– **సుమన్ చక్రవర్తి, ఎంపీడీవో ఆఫీస్**

కమిషనర్: వెటర్నరీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. వాటి సంఖ్య పెరుగుతుండడంతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయి. నివారణ చర్యలపై దృష్టి సారిస్తాం.

వ్యర్థాలను రోడ్లపై వేస్తే జరిమానా

- మున్సిపల్ కమిషనర్ టీ.రమేశ్
- సమస్యలపై 'సాక్షి' ఫోన్ ఇన్
- చికెన్, మటన్ దుకాణాల నిర్వాహకులతో సమావేశం



ఫోన్‌లో సమస్యలు వింటున్న కమిషనర్ రమేశ్

నస్పూర్: నస్పూర్ మున్సిపాల్టీలో చికెన్, మటన్ దుకాణాల నిర్వాహకులు వ్యర్థాలను రోడ్లు, దుకాణాల ఎదుట వేయడం వల్ల కుక్కలు ఎక్కువగా వస్తున్నాయని మున్సిపల్ కమిషనర్ టీ.రమేశ్ అన్నారు. వ్యర్థాలను చెత్త ట్రాలీలోమాత్రమే వేయాలని, నిర్లక్ష్యం వహిస్తే భారీ జరిమానా విధించడం, దుకాణాల లైసెన్స్ రద్దు చేయడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శనివారం 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్‌లో ప్రజల సమస్యలపై స్పందించారు. ముఖ్యంగా కుక్కలు, పందులు, కోతుల బెడద ఎక్కువగా ఉందని పలువురు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కమిషనర్ ఆరోఓ సతీష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌లతో కలిసి పట్టణ పరిధిలోని చికెన్, మటన్ దుకాణాల నిర్వాహకులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

ప్రశ్న: కాలనీలో కుక్కలు ఎక్కువగా సంచరిస్తూ పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. చికెన్, మటన్ దుకాణాల యజమానులు వ్యర్థాలను రోడ్లపై పడేయడం వల్ల కుక్కలు మరింత ఎక్కువగా సంచరిస్తున్నాయి.
– **కుమార్, 22వ వార్డు, లింగమూర్తి, 13వ వార్డు**

కమిషనర్: పట్టణంలోని చికెన్, మటన్ దుకాణాలు, హోటళ్ల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేస్తాను. కుక్కలకు రాబిస్ ఇంజక్షన్ వేయిస్తాను. మంచిర్యాలలో త్వరలో ప్రారంభం కాబోతున్న ఎనిమల్ కేర్ సెంటర్‌కు వాటిని తరలిస్తాం.

ప్రశ్న: వీధి దీపాలు వెలగడం లేదు. అంతర్గత రోడ్లు, డ్రెయిన్లు లేవు. వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతుంది. – **బండి స్వరూప, మధుసూదన్‌రెడ్డి, వినూత్న కాలనీ**

కమిషనర్: ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేస్తాం. రూ.80లక్షలు పట్టణ ప్రగతి నిధుల నుంచి రోడ్లు, డ్రెయిన్లు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాం. త్వరలో రోడ్లు వేయిస్తాం.

ప్రశ్న: బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం ఎదుట లేఅవుట్ వెంచర్‌లో ఇల్లు కట్టుకున్నాను. మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది.
– **కే.సతీష్‌కుమార్, నస్పూర్, 10వ వార్డు**

కమిషనర్: లే అవుట్ వెంచర్ యజమానిని పిలిపించి మాట్లాడుతాను. డ్రెయిన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాను.

ప్రశ్న: తాగునీటి ట్యాంకు క్లీన్ చేయడం లేదు. చెత్త ట్రాలీ వారం రోజులకోసారి వస్తుంది.
– **రమేశ్, సునీల్‌కుమార్, 15వ వార్డు**

కమిషనర్: సిబ్బందికి చెప్పి వాటర్ ట్యాంకు క్లీన్ చేయిస్తాను. జవానుకు చెప్పి ప్రతీ రోజూ చెత్త ట్రాలీని పంపిస్తాను.

ప్రశ్న: కృష్ణాకాలనీ, సుందరయ్య కాలనీలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. – **భారతీ, 3వ వార్డు, కృష్ణ, సుందరయ్య కాలనీ, 1వ వార్డు**

కమిషనర్: పట్టణంలోని పలు వార్డుల్లో కోతుల బెడద ఎక్కువగా ఉన్నది వాస్తవమే. త్వరలోనే వాటిని యానిమల్ కేర్ సెంటర్‌కు తరలించే ఏర్పాటు చేస్తాను.

ప్రశ్న: సీసీసీ లక్ష్మీనగర్ బోర్డు నుంచి కృష్ణాకాలనీ అండర్ బ్రిడ్జి వరకు రోడ్డు గుంతలమయమైంది. వాహనాలు దెబ్బతింటున్నాయి. రోడ్డు వేయించాలి.– **కే.రాజు, కే.నగేశ్, కృష్ణాకాలనీ, 3వ వార్డు**

కమిషనర్: రోడ్డు వేయడానికి పట్టణ ప్రగతి నుంచి రూ.50 లక్షలు కేటాయించాం. అనుమతులు రాగానే టెండర్ పిలిచి రోడ్డు వేయిస్తాం.

ప్రశ్న: సీసీసీ రాయల్ గార్డెన్ చౌరస్తా నుంచి ఎస్‌ఆర్‌పీ 3 గనికి వెళ్లే దారి నుంచి గనికి వాహనంపై వెళ్తుంటే రైస్‌మిల్లుల నుంచి వచ్చే దుమ్ము కళ్లలో పడి రోడ్డు సరిగ్గా కనిపించడం లేదు. రోడ్డుపై మట్టి పేరుకుపోయి వాహనం కిందపడిపోతుంది.
– **కోంద్ర కార్తీక్, సింగరేణి కార్మికుడు, నాగార్జున కాలనీ, 13వ వార్డు**

కమిషనర్: రైస్‌మిల్లుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడుతాను. బ్లేడు ట్రాక్టర్ పంపించి రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని తొలగింపచేయిస్తాను.

ప్రశ్న: కార్మికవాడల్లో చిరు వ్యాపారులు వారి వాహనాలకు లౌడ్ స్పీకర్ మైకులు పెట్టుకుని వాడలలో తిరుగుతూ వ్యాపారాలు చేస్తున్నారు. నైట్ డ్యూటీకి వెళ్లి వచ్చి పడుకుంటే మైకుల మోతతో నిద్రపట్టడం లేదు. విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో వారు కూడా ఇబ్బంది పడుతున్నారు. – **పెట్టం శ్రీనివాస్, గని కార్మికుడు, నస్పూర్ కాలనీ, 13వ వార్డు**

కమిషనర్: చిరు వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేయిస్తాను. పోలీస్ వారికి చెప్పి మైకులు తీయించే ప్రయత్నం చేస్తాను.

ప్రశ్న: సీసీసీ పాత పోలీస్‌స్టేషన్ ఎదురుగా మజీద్ వాడలో రోడ్డు పనులు మధ్యలోనే నిలిపి వేశారు. వేసిన రోడ్డు కాలువ పైకి రోడ్డు కిందకు ఉంది. దీంతో మురుగు నీరు అంతా రోడ్డుపై పారుతుంది. – **అహ్మద్, సీసీసీ, 14వ వార్డు**

కమిషనర్: మా ఏఈని తీసుకుని సోమవారం వార్డుకు వస్తాను. రోడ్డు, డ్రెయిన్‌ను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను.

ప్రశ్న: సీసీసీ గాంధీనగర్‌లో విద్యుత్ స్తంభం ఒక వైపునకు వంగిపోయి ఉన్నది.
– **వెంకటస్వామి, సీసీసీ గాంధీనగర్**

కమిషనర్: విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి స్తంభం మార్చే ఏర్పాటు చేస్తాను.

ప్రశ్న: ఎఫ్‌సీఐ కాలనీలో ఫాగింగ్ చేయకపోవడంతో ఈగలు, దోమలు ఎక్కువ అయ్యాయి.
– **అనురాగ్, ఎఫ్‌సీఐ కాలనీ**

కమిషనర్: సిబ్బందికి చెప్పి ఫాగింగ్ చేయిస్తాను.

క్లుప్తంగా

మహారాష్ట్రలో నజ్రూల్‌నగర్ వాసి మృతి

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని నజ్రూల్‌నగర్ విలేజ్ నం.9కు చెందిన నిఖిల్ సిపాయి (43) శనివారం మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. గడ్చిరోలి జిల్లా అహెరి–ఏటపల్లి రహదారిలో మద్దిగూడెం వద్ద బైక్‌పై వెళ్తున్న నిఖిల్‌ను మట్టిలోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో సంఘటన స్థలంలోనే మృతిచెందాడు. దీంతో స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిఖిల్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

యువకుడి అదృశ్యం


సాయి కృష్ణ

వాంకిడి: వాంకిడి మండల కేంద్రానికి చెందిన కొండపర్తి సాయికృష్ణ (29) అదృశ్యమైనట్లు ఎస్సై డి.సాగర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం... మండల కేంద్రంలో జిరాక్స్ సెంటర్ నడుపుతున్న సాయికృష్ణ ఈ నెల 22న కాగజ్‌నగర్‌లో తన స్నేహితుడు డబ్బులు ఇవ్వాల్సి ఉందని ఇంట్లో చెప్పి బుల్లెట్ బండిపై ఉదయాన్నే బయలుదేరాడు. సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లల్లో ఆరా తీసినా ఆచూకీ తెలియరాలేదు. అతడి బండి రైల్వేస్టేషన్ వద్ద లభించింది. తండ్రి పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎస్సార్పీ 3 గనిలో కొనసాగుతున్న లే ఆఫ్

శ్రీరాంపూర్: గ్యాస్ ప్రమాదం సంభవించిన ఎస్సార్పీ 3గనిలో లేఆఫ్ కొనసాగుతోంది. గురువారం మొదటి షిఫ్ట్ ముగింపులో గ్యాస్ ప్రమాదం సంభవించింది. అప్పటి నుంచి గనిలోకి కార్మికులను అనుమతించడం లేదు. గురువారం రెండో షిఫ్ట్, రాత్రి షిఫ్ట్, శుక్రవారం మొదటి షిఫ్ట్ వరకు గ్యాస్ కట్టడి కోసం గోడలు కట్టడానికి మెటీరియల్ ట్రాన్స్‌పోర్టు, ఇతర పనుల కోసం కార్మికులను విధులకు అనుమతించి ఉపరితలంలోనే ఈ పనులకు అనుమతించారు. తరువాత నుంచి లే ఆఫ్ ప్రకటించారు. శనివారం కూడా లే ఆఫ్ కొనసాగుతుంది. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు గ్యాస్ ప్రమాదం జరిగిన చుట్టు 5 గోడలు కట్టి గ్యాస్ కట్టడిచేశారు. దీనిని 72 గంటల పాటు పరిశీనలో ఉంచారు. సోమవారం ఉదయం ఫైర్ సీల్‌ల నుంచి గ్యాస్ శాంపిల్స్ కలెక్ట్ చేసిన తరువాత గ్యాస్(కార్బన్ మోనాక్సైడ్) పూర్తిగా తగ్గుముఖం పట్టిందని నిర్ధారణకు వస్తే ఆ రోజు రెండో షిఫ్ట్ నుంచి గనిని నడుపాలని అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే గనిలో పనులు నిలిచిపోవడంతో బొగ్గు ఉత్పత్తికి విఘాతం ఏర్పడింది. రోజు వారి బొగ్గు ఉత్పత్తి 960 టన్నులుగా ఉంది. రెండు రోజుల నుంచి బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇనుప ఖనిజం కనుగొన్న వైనం
- ఇనుముతో ఆయుధాల తయారీ..
- శత్రుదుర్భేధ్యంగా కోటల నిర్మాణాలు
- సిర్పూర్ కేంద్రంగా కొనసాగిన పాలన
- కాకతీయులకు తీసిపోకుండా రాతి కట్టడాలు
- 881ఏళ్ల పాటు గోండుల పాలన

గోండుపాలనలో

ఇనుపధాతువు


బాదన్‌కుర్తి వద్ద

సండే స్పెషల్

ఇచ్చోడ: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రాచీనకాలంలో ఇనుప ధాతువులను మొదటిసారిగా గోండురాజులే గుర్తించారు. గోండురాజుల కాలంలో మేలిమి ఇనుము ఉన్న ప్రాంతాల్లో ఇనుపధాతువును వెలికితీసి ఆయుధాలను తయారు చేయించారు. తమ రాజ్యాలపై యుద్ధాలకు వచ్చిన శత్రు సైన్యాలను ఎదురొడ్డి తమ రాజ్యాలను కాపాడుకున్న చరిత్ర ఆదిలాబాద్ జిల్లా గోండురాజులకే దక్కింది. రాతితో నిర్మించిన కోటలు వారి పాలనకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఎంతో ఘనచరిత్ర ఉన్న గోండు రాజులు సిర్పూర్ కేంద్రంగా 870 నుంచి 1751 వరకు దాదాపుగా 881 ఏళ్లపాటు పాలన కొనసాగించారు. ఇంతటి ప్రసిద్ధి చెందిన గోండురాజ్యం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సిర్పూర్ కేంద్రంగా ఏర్పడడం జిల్లా ప్రాముఖ్యతను తెలుపుతోంది.

ఇనుమును గుర్తించింది గోండురాజులే..


ఖానాపూర్ మండలంలోని పాతతర్లపాడులోని ఇనుప ఖనిజాలను పరిశీలిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్కం మురళి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తరంగా ఉన్న ఇనుమును మొదటిసారిగా గోండు రాజులే గుర్తించారు. ఖానాపూర్ సమీపంలో ఎలగడప, పెంబి సమీపంలోని రాగిదుబ్బ, భైంసా సమీపంలోని సిరాల, లక్ష్మణచాంద మండలంలోని పారపెల్లి, కుర్రులలో ఇనుప ధాతువును గుర్తించిన గోండురాజులు ఆ ప్రదేశాల్లో ఇనుప పరిశ్రమలను ఏర్పాటు చేయించారు. ఇనుముతో తయారైన కత్తులు యుద్ధాలలో వాడేవారని, కోటాలు, బురుజులను నిర్మించినట్లు ఆధారాలు లభించినట్లు కొత్త తెలంగాణ చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్కం మురళి వివరించారు.

సిర్పూర్ కేంద్రంగా..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ కేంద్రంగా గోండుల పాలన కొనసాగింది. సిర్పూర్ కేంద్రంగా 19 మంది వరకు గోండు రాజులు పాలన సాగించారు. మొట్టమొదటగా సిర్పూర్ కేంద్రంగా ఏర్పడిన గోండు రాజ్యానికి భీంబాల్లల్ సింగ్ మొదటి రాజు (870–895) 25ఏళ్ల పాటు తన పాలన కొనసాగించారు. జిల్లాలో తాండురు, ఉట్నూర్‌లో గోండు రాజులు నిర్మించిన రాతి కట్టడాలు ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉన్నాయి. సిర్పూర్ అసలు పేరు సూర్యపురం కాలక్రమేనా సిర్పూర్‌గా మారింది.

ఉట్నూర్ కేంద్రంగా....

దేవగిరి కేంద్రంగా పరిపాలించిన యాదవరాజ్యానికి, ఓరుగల్లు కేంద్రంగా పరిపాలించిన కాకతీయ రాజ్యానికి ఉట్నూర్ సరిహద్దు ప్రాంతంగా ఉండేది. ఉట్నూర్ కేంద్రంగా 13వ శతాబ్దంలో గోండుల పాలన కొనసాగింది. ఆత్రం తెగకు చెందిన వంశీయులు ఉట్నూర్ కేంద్రంగా పరిపాలన కొనసాగించారు.

కనకాయి కేంద్రంగా..

మధ్యయుగంలో బీర్షా అనే గోండు రాజు బోస్రా వాగు వంపుల్లో మూడు వైపుల నీటి రక్షణగా ఉన్న ప్రదేశంలో కోటాను నిర్మించి రాజ్యాన్ని స్థాపించాడు. తనకున్న కుమార్తెల పేర్లపై నాలుగు గ్రామాలను నిర్మించాడు. అవి అర్కాయి, భూతాయి, గిర్జాయి,కనకాయి. కొడుకులు లేక చిన్న కూమార్తె కనకాయి పేరు మీదనే కోటను నిర్మించాడు. మూడు వైపుల నీటి రక్షణగా ఉన్న కోటకు నాల్గో వైపు రక్షణ కోసం ఆరు ఎకరాల విస్తీర్ణంలో నీటి గుంటను తవ్వి బోస్రా వాగు నీటితో నింపి రక్షణ ఏర్పాటు చేశాడు. ఈ కోట విస్తీర్ణం 53.9ఎక రా లు. ప్రస్తుతం ఈ ప్రాంతం బజార్‌హత్నూ ర్‌లోని కనకాయి జలపాతంగా ప్రాచుర్యంలో ఉంది.

1751 తర్వాత క్షీణించిన గోండురాజ్యం...


మధ్యయుగం, ఆధునిక యుగంలో వెలుగొందిన గోండు రాజ్యం 1751 అనంతరం క్షీణించింది. 16వ శతాబ్దంలో ఏర్పడిన బహమని రాజ్యం, తరువాత గోల్కొండను పరిపాలించిన కుతుబ్‌షాహిలు, అహ్మద్‌నగర్‌ను పరిపాలించిన నిజాం షాహిలు, బీజపూర్‌ను పరిపాలించిన ఆదిల్‌షాహిలు, బీదర్‌ను పరిపాలించిన బరీద్ షాహిలు, బీరార్‌ను పరిపాలించిన ఇమాద్ షాహిలు గోండులపై నిరంతరంగా దాడులు చేశారు. 1724లో అధికారంలోకి వచ్చిన అసబ్ జాహి (నిజాం) కాలంలో గోండులు మరింత క్షీణించారు. 1857– 58 సిపాయిల తిరుగుబాటు కాలంలో రోహిల్లలతో పాటు రాంజీగోండు నాయకత్వంలోని గోండులను మొత్తం వెయ్యి మందిని నిర్మల్‌లోని వెయ్యి ఊడలమర్రికి నిజాం ప్రభుత్వం ఉరితీయించింది. దీంతో గోండులు బయపడి పూర్తిగా అడవి ప్రాంతాలకు వెళ్లిపోయారు.


రాతి కట్టడాలే గోండుల పాలనకు సజీవ సాక్ష్యాలు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉట్నూర్, తాండూర్, కనకాయి ప్రాంతాల్లోని రాతికట్టడాలు గోండు రాజుల పాలనకు సజీవ సాక్ష్యాలుగా నిలిచాయి. మధ్య భారతదేశంలో ప్రసిద్ధి చెందిన రాజ్యాల్లో గోండురాజ్యం ప్రధానమైంది. గోండుల మూలపురుషుడు కొల్ బిల్లా. ఇతడి పాలనలో ఆయుధ సంపత్తి కోసం ఇనుప ఖనిజాన్ని వెలికితీయించి ఆయుధాలు తయారు చేయించాడు. ఇతడి సాయంతో ఏర్పడిన గోండు రాజ్యానికి మొదటిరాజు భీంబాల్లల్ సింగ్. మహారాష్ట్రలోని బల్లార్షాకు తన రాజధానిని మార్చాడు. భీంబల్లాల్ సింగ్ పేరుతోనే బల్లార్షా అనే పేరు వచ్చింది.

– కట్కం మురళి, అసిస్టెంట్ ప్రొఫెసర్


ఉట్నూర్‌లో గోండురాజులు నిర్మించిన కోట


తాండూర్ కోట

శివాలయంలో విగ్రహాల ధ్వంసం


ధ్వంసమైన శివలింగం

చింతలమానెపల్లి: మండలంలోని ఖర్జెల్లి గ్రామం శివారులోని ముసలమ్మ గుట్ట శివాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు విధ్వంసం సృష్టించారు. శనివారం ఉదయం గ్రామానికి చెందిన యువకులు ఆలయం వద్దకు వెళ్ళగా అక్కడ విగ్రహాలు చిందరవందరగా పడవేసి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆలయం గ్రామానికి కొంత దూరంలోని అటవీ ప్రాంతంలో ఉంది. కాగా జన సంచారానికి దూరంగా ఉండడంతో గ్రామస్తులు గమనించే అవకాశం లేదు. కాగా ఆలయంలో రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఉంటారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. ఆలయంలో శివలింగం ధ్వంసం చేసిన దుండగులు, నంది విగ్రహాన్ని పగలగొట్టారు. గర్భాలయంలో విగ్రహాలను చిందరవందరగా పడవేశారు. కళశాన్ని పక్కన ఉన్న చెట్లలో పడేశారు. విషయం తెలుసుకున్న ఆలయ కమిటీ చైర్మన్ చౌదరి నారాయణ, ఎస్సై విజయ్‌కుమార్ ఆలయ పరిసరాలను పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అన్నాచెల్లెళ్లకు అందుతున్న సాయం

- ఇంటికి మరమ్మతులు ప్రారంభం


ఆర్థిక సాయం అందిస్తున్న కాగజ్‌నగర్ మండలం ఆరెగూడ గ్రామానికి చెందిన యువకులు

దహెగాం: తల్లిదండ్రులను కొల్పోయి అనాథలుగా మారిన అన్నాచెల్లెళ్ల దీనగాథను బుధవారం 'సాక్షి' దినపత్రికలో 'అన్న పని చేస్తేనే.. చెల్లెళ్ల కడుపు నిండేది' శీర్షిక ప్రచురితమైన కథనానికి దాతలు స్పందిస్తున్నారు. శనివారం పలువురు దాతలు ముందుకు వచ్చి నగదుతో పాటు, సరుకులు అందజేశారు. ఈ చిన్నారులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని మాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు లెండ్గురే శ్యాంరావు అన్నారు. శనివారం వారికి రూ.5వేల నగదు, 25కిలోల బియ్యం అందజేశారు. ఆయన వెంట ఇట్యాల సర్పంచు వసాకె మురారీ, మాలీ సంఘం మండల అధ్యక్షుడు మొర్లె నగేశ్, నాయకులు మధుకర్, కార్తీక్, మధు, విజయ్‌కుమార్ ఉన్నారు.

- కాగజ్‌నగర్ మండలం ఆరెగూడ గ్రామానికి చెందిన యువకులు అనాథలు దీనగాథను చూసి రూ.5వేల నగదు అందజేశారు.
- మండల కేంద్రంలోని మర్రిపల్లి, లగ్గాం, పంబాపూర్ తదితర గ్రామాలకు చెందిన యువకులు నగదును జమ చేసి ఇంటికి మరమ్మతులు ప్రారంభించారు.

లక్నో -చెన్నై ఎక్స్‌ప్రెస్ రైలుపై రాళ్లు..

- ఏసీ కోచ్ అద్దానికి రంధ్రం



రంధ్రం పడిన ఏసీ కోచ్ అద్దం

బెల్లంపల్లి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శివారు ప్రాంతంలో లక్నో -చెన్నై సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు విసిరిన సంఘటన కలకలం రేపింది. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రైల్వే వర్గాల కథనం ప్రకారం... లక్నో -చెన్నై సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నెంబర్ 16094) శుక్రవారం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో బెల్లంపల్లి శివారు ప్రాంతానికి రాగానే గుర్తు తెలియని వ్యక్తులు ఒక్కసారిగా ఏసీ కోచ్‌పై రాళ్లు విసిరారు. ఈ ఘటనలో ఏసీ కోచ్ అద్దం పగిలిపోయింది. భయాందోళనకు గురైన ప్రయాణికులు టీసీకి సమాచారం ఇచ్చారు. సదరు టీసీ వరంగల్ జిల్లా ఖాజీపేట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌లో సమాచారం అందించాడు. ఈ ఘటన బెల్లంపల్లి కన్నాల రైల్వే ఫ్లెఓవర్ బ్రిడ్జి వద్ద నుంచి కాల్‌టెక్స్ రైల్వే ఫ్లెవైర్ బ్రిడ్జి మధ్య జరిగి ఉంటుందని రైల్వే వర్గాలు ప్రాథమికంగా అంచనా వేశాయి. వెంటనే జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ పోలీసు సిబ్బంది రాత్రే గాలింపు చర్యలు చేపట్టారు. టూటౌన్ ఏఎస్సై నర్సయ్య, జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ సురేష్ గౌడ్, ఆర్‌పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రామన్న పాల్గొన్నారు.

నేడు సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ప్రవేశ పరీక్ష రాయనున్న విద్యార్థుల వివరాలు

పరీక్ష కేంద్రం	ఆరో తరగతి	ఇంటర్మీడియెట్
ఆదిలాబాద్ సీఓఈ బాలికల కళాశాల	200	199
బెల్లంపల్లి సీఓఈ బాలుర కళాశాల	201	247
నిర్మల్ (జామ్) బాలికల పాఠశాల/కళాశాల	217	144


బెల్లంపల్లి పరీక్ష కేంద్రంలో హాల్ టిక్కెట్ నంబర్లు సరిచూస్తున్న సీఓఈ ప్రిన్సిపాల్ సైదులు

- ఉమ్మడి జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

బెల్లంపల్లి: తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల సైనిక్‌స్కూల్‌లో ప్రవేశం కోసం ఆదివారం ప్రవేశ పరీక్ష జరగనుంది. ఇందుకు సంబంధించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ సీఓఈ బాలికల కళాశాల, బెల్లంపల్లి బాలుర సీఓఈ కళాశాల, నిర్మల్(జామ్) బాలికల గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగనుంది. నిర్దేశించిన పరీక్ష కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆదిలాబాద్ రీజియన్ కో– ఆర్డినేటర్ కొప్పుల స్వరూపారాణి ప్రకటించారు. ఆరో తరగతిలో ఉమ్మడి జిల్లాలో 618మంది, ఇంటర్మీడియెట్‌లో 590మంది విద్యార్థులు పరీక్ష రాయడానికి పోటీపడుతున్నారు. కుమురంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు సంబంధించిన విద్యార్థుల కోసం ఆదిలాబాద్ సంక్షేమ గురుకుల బాలికల సీఓఈ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, నిర్మల్ జిల్లా విద్యార్థులకు జామ్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో, మంచిర్యాల జిల్లా విద్యార్థుల కోసం బెల్లంపల్లిలోని సంక్షేమ బాలుర గురుకుల సీఓఈ కళాశాలలో పరీక్ష కేంద్రాన్నీ నిర్వహించనున్నారు.

ఆరో తరగతి.. ఇంటర్‌లో ప్రవేశం

గురుకుల సైనిక్ స్కూల్‌లో ఆరో తరగతి, ఇంటర్మీడియెట్‌లో ప్రవేశం ఉంటుంది. ఆరో తరగతిలో 80, ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో 80 సీట్ల చొప్పున సైనిక్ స్కూల్‌లో అడ్మిషన్ కల్పిస్తారు. ఇందుకు విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుంది. ప్రవేశ పరీక్షలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు సైనిక్ స్కూల్‌లో ప్రవేశం కల్పిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల సైనిక్ స్కూల్ కరీంనగర్ (రుక్మాపూర్)లో మాత్రమే ఉంది. ఇందులో బాలురకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. ఒకేఒక సైనిక్ స్కూల్ ఉండడంతో ప్రవేశానికి విద్యార్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉండనుంది. బెల్లంపల్లి, ఆదిలాబాద్, జామ్ పరీక్ష కేంద్రాలలో చీఫ్ సూపరింటెండెంట్‌గా ఐనాల సైదులు, సంగనబట్ల శ్రీనివాస్, కె.రమాకళ్యాణి వ్యవహరించనున్నారు. పరీక్ష కేంద్రాల విషయంలో ఏమైన సందేహాలు ఉంటే విద్యార్థికి సంబంధించిన హాల్ టిక్కెట్‌లో ఇచ్చిన పరీక్ష కేంద్రం మొబైల్ నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవాలని కోఆర్డినేటర్ స్వరూపారాణి తెలిపారు.

కాటేసిన కరెంట్

- ప్రమాదవశాత్తు కంచెపై తెగిపడిన విద్యుత్‌వైర్లు
- రైతు, గేదె మృతి
- రైతు కుటుంబీకుల ఆందోళన
- అధికారుల హామీతో విరమణ


రాజన్న మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబీకులు

వేమనపల్లి: గేదెల మందకు కాపలా కోసం వేసిన పెన్సింగ్ రైతు, మూగజీవి పాలిట మృత్యుపాశమైంది. ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తెగి పెన్సింగ్‌పై పడగా మండల కేంద్రానికి చెందిన గొండె రాజన్న (53)తో పాటు ఏమ రాజన్నకు చెందిన గేదె మృతి చెందింది. వివరాల్లోకి వెళ్లగా.. మండల కేంద్రంలోని రైస్ మిల్లు ఎదురుగా గేదెల మందను బంధించేందుకు గ్రామస్తులు దొడ్డి ఏర్పాటు చేసుకున్నారు. గ్రామానికి చెందిన రాజన్న తన గేదెలను తెల్లవారుజామున మందకు తోలుకెళ్లాడు. ఆ సమయంలో విద్యుత్ తీగలు తెగి గేదెల మంద ఉండే దొడ్డిపై పడింది. పెన్సింగ్‌కు విద్యుత్ సరఫరా కావడంతో గేదెలను దొడ్డిలోకి పంపేందుకు రాజన్న కంచెను ముట్టగా షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గేదెల దొడ్డి వెలుపల తిరుగుతున్న ఏమ రాజన్నకు చెందిన గేదె దూడ సైతం షాక్‌కు గురై మృతిచెందింది.

అధికారుల నిలదీత..

బంధువులు ట్రాన్స్‌కో అధికారులను నిలదీశారు. సర్పంచ్ కుబిడె మధుకర్, ఆరెకుల సంఘం జిల్లా నాయకులు వెంకటేశం, వెంకటన్న, బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీకాంత్ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ట్రాన్స్‌కో ఏఈ దీక్షిత్ , సబ్ ఇంజనీర్ ఆకాష్‌లు సంఘటన స్థలానికి వెళ్లి కుటుంబ సభ్యులతో చర్చలు జరిపారు. రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, రూ.5 లక్షలు రైతు బీమా నెల రోజుల్లోగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మృతుడి భార్య కమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి కొడుకు సురేష్ ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

రెబ్బెన(ఆసిఫాబాద్): కులం పేరుతో దూషించటంతో పాటు చంపుతానని బెదిరించిన రెబ్బెన కేంద్రానికి చెందిన సెల్ పాయింట్ నిర్వాహకుడిపై శనివారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తిరుమల తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం... నంబాల గ్రామానికి చెందిన రత్నం రాకేష్ అనే యువకుడు శుక్రవారం రాత్రి సెల్‌ఫోన్ టచ్ సరిగా పని చేయకపోవటంతో రెబ్బెన మండల కేంద్రంలోని సాగరిక సెల్ పాయింట్‌కి వెళ్లాడు. అదే సమయంలో షాపు యజమాని కసూరి నరేష్ వేరే వ్యక్తితో ఫోన్‌లో మాట్లాడుతూ రాకేష్‌ను చూస్తూ కులం పేరుతో దూషించి చంపుతానని బెదిరింపులకు పాల్పడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.

పోలీసుల అదుపులో అంతర్రాష్ట్ర దొంగల ముఠా?

చింతలమానెపల్లి: మండలంలోని రవీంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో దొంగతనానికి పాల్పడిన దొంగల ముఠా పట్టుబడినట్లు సమాచారం. ఈ నెల 16న రాత్రి బ్యాంకు వెనక వైపు గోడకు కన్నం వేసిన దొంగలు లోపలికి చొరబడి లాకర్‌ను గ్యాస్ కట్టర్ సహాయంతో కట్ చేసి తెరిచే ప్రయత్నం చేశారు. లాకర్ తెరుచుకోక పోవడంతో దొంగల ప్రయత్నం విఫలమైంది. బ్యాంకులోని సీసీ కెమెరాలు, సర్వర్‌ను ఎత్తుకెళ్లారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా పడోలి పో లీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్‌బీఐ బ్యాంకులో జరిగిన దొంగతనం రవీంద్రనగర్ బ్యాంక్ దొంగతనానికి పోలికలు ఉండడంతో విచారణ చేసి పోలీసులు దొ ంగలను పట్టుకున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా..

మహారాష్ట్రలో పట్టుబడిన దొంగల ముఠా ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారుగా గుర్తించినట్లు సమాచారం. ఈ దొంగల ముఠా తెలంగాణతో పాటు, మహారాష్ట్రలోని గోందియా, భండారా జిల్లాలో కూడా గతంలో చోరీలకు పాల్పడినట్లు మహారాష్ట్ర పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది.

యువకుడి మృతి

భీమారం: మండలంలోని నర్సింగాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ధరావత్ శ్రీధర్(19) శనివారం తెల్లవారు జా మున హైదరాబాద్‌లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బూర్గుపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్‌తో పాటు అతడి స్నేహితులు సాంబాని వెంకటేశ్, మేరుగు వెంకటేశ్ బుల్లెట్ బైక్‌పై గురువారం రాత్రి భీమారం వైపు వెళ్తుండగా కిందపడిపోయారు. గాయ పడ్డ శ్రీధర్‌ని హైదరాబాద్‌కు తరలించారు. పరిస్థితి విషమించి శనివారం మృతిచెందాడు.